# నిర్ణయం



అరుణాచలం

కారులోనించి దిగుతున్న యువతివంక కన్నార్పకుండా చూస్తున్నారు ఆ వరండాలో కూర్చున్నవారంతా. ఆమె ఎవరయి ఉంటుందా అన్న ఊహాగానాలు మొదలయినాయి అందరి మనస్సుల్లో. ఆమె వయస్సును బట్టి చూస్తే, ఆమె ఇంటర్వ్యూ చేసే కమిటీలో మెంబరు కాదనిపిస్తుంది. మరి కారులో ఈ లెక్చరర్ ఉద్యోగానికి ఎందుకు రావలసి వస్తుంది అన్న అనుమానం కలిగింది. ఆమె కారు దిగి వాళ్లవైపే వెళ్లింది. చివర ఖాళీగాఉన్న కుర్చీలో కూర్చుంది. ఆ కుర్చీలో కూర్చోటంతో అక్కడ ఉన్నవారి అనుమానాలు ఎగిరిపోయాయి. ఆమె కూడా తమలాగా ఇంటర్వ్యూకి వచ్చిందని రూఢిచేసుకున్నారు. కారులో వచ్చింది కనుక ధనవంతురాలయి ఉండాలి. యువతి, అందులో అందంగా ఉంది. ఆమెకు తప్పకుండా ఉద్యోగం వస్తుందని తమలోనే అనుకున్నారు కొంతమంది. అయితే ఆమె ఏ సబ్జక్టు కోసం వచ్చిందో తెలియదు కనుక ఎవరి ఛాన్సుపోతుందో ఇదమిద్ధంగా ఎవరూ- తేల్చుకోలేకపోయారు.

ఆమె అక్కడ కూర్చున్న తన ప్రత్యర్థులందరినీ ఒకసారి చూసింది. ఆమె పక్కనే కూర్చున్న యువకుణ్ని కొంచెం పరీక్షగా చూసింది.

"మీ సబ్జక్టు ఏమిటండీ?" అని అడిగింది సుధ పక్కన కూర్చున్న కుర్రవాణ్ణి.

"ఇంగ్లీషు" అని క్లుప్తంగా చెప్పాడు.

"మీరు ఎక్కడ చదివారు, ఏ క్లాసు వచ్చింది" అని మళ్లీ అడిగింది సుధ.

"ఆంధ్రా యూనివర్సిటీలో, ఫస్టు క్లాసులో పాసయ్యాను." అన్నాడు అచ్యుతం.

"మీరూ ఇంటర్వ్యూకే వచ్చారా మేడమ్" అన్నాడు అచ్యుతం.

"నేను ఇంటర్వ్యూకే వచ్చాను. నా పేరు సుధ, ఇంకా సెలక్షన్ జరగలేదు కనుక నన్ను మేడమ్ అనక్కర్లేదు. నా పేరుపెట్టి పిలవచ్చు" అంది.

"మీ సబ్జెక్టు ఏమిటి"? అన్నాడు.

"సైకాలజీ" అంది.

తనకు అక్కురాదన్న ధైర్యం ఏర్పడ్డది అచ్యుతానికి.

"మీకు ఈ ఉద్యోగం వస్తుందని నమ్మకంగా ఉందా?" అని ప్రశ్నించింది సుధ అచ్యుతాన్ని."

"ఫస్టుక్లాసు వచ్చినవాణ్ణి. సెలక్టు అవుతాననే అనుకుంటున్నాను." అన్నాడు.

"అంత ధైర్యంగా చెపుతున్నారు, రికమండేషను ఉన్నదా?" అని సుధ ప్రశ్నించింది.

ఆమె మరీ చొరవ ఎక్కువ తీసుకుంటున్నట్టనిపించింది అతనికి. అయినా సమాధానం చెప్పట్టం మర్యాద అనుకొన్నాడు.

"నాకే సిఫార్సులు లేవు. సెలక్టు చెస్తే ఇక్కడ పనిచేస్తాను. లేకపోతే ఇంకో చోట. నా అర్హతలతో నాకు ఎక్కడయినా ఉద్యోగం వస్తుందని నమ్మకం ఉంది. రికమండేషన్లు ఉన్నవారయితే నేనూ కటలోనే వచ్చి ఉందును." అన్నాడు, అప్పటికైనా ఆమె మళ్లీ ప్రశ్నవేయకుండా ఉంటుందని.

"రికమండేషనుకు కారు ఉండక్కర్లేదు. పలుకుబడి ఉంటే చాలు." అన్నది తన తెలివిని ప్రదర్శిస్తున్నట్టు.

"కారు ఉండటమన్నది, సిఫార్సు చేయగల నిర్భయతను కొత్తవాళ్లకు కూడా, చెప్పకుండానే సూచిస్తుంది." అన్నాడు తను ఇంకో అకు ఎక్కువ చదవానన్నట్లు.

"మీరు చాలా భావగర్వితంగా మాట్లాడగలరు. మంచి లెక్చరర్ అయ్యే లక్షణాలు కనిపిస్తున్నాయి." అంది సుధ.

"Thanks for the compliments నన్ను చాలా కరెక్ట్‌గా రిడ్ చేశారు" అన్నాడు ధీమాగా.

అతని ఆత్మవిశ్వాసం సుధకి బాగా నచ్చింది. ఇంటర్వ్యూకి పేర్లు పిలవటం ప్రారంభంకావటంతో వాళ్ల సంభాషణ ముగిసింది.

సుధ, అచ్యుతం ఇద్దరూ లెక్చరర్లగా ఎన్నుకోబడ్డారు. కాలేజీలో చేరే రోజు మళ్లీ ఇద్దరూ కలుసుకొన్నారు.

"మేరు అన్నట్లుగానే మీకు ఉద్యోగం వచ్చింది. ఇహ నా నమ్మకం ఎంత వరకు నిజమవుతుందో?" అన్నది.

"మీ నమ్మక మేమిటి? నిజంకావట మేమిటి? మీరు ఉద్యోగంలో చేరారు కదా." అన్నాడు.

"అదికాదు, మీరు మంచి లెక్చరరు అవుతారని నేను మొదటి రోజున

మిమ్మల్ని చూడఁగానే అన్నాను కదా. అది ఎంత మటుకు నిజం అవుతుందా" అని అంది సుధ.

"చంపేశారు. మీరు ఆ మాట ఇంకా గుర్తుపెట్టుకున్నారా? ఆ విషయం త్వరలోనే మీరు చూస్తారుగా." అన్నాడు ముక్తసరిగా.

ధీమాగా, గట్టి నమ్మకంతో, నెమ్మదిగా స్పష్టతతో అతను మాట్లాడిన తీరు ఆమెకు నచ్చింది. క్లాసుందని అతను వెళ్ళటంలో ఆమెకు ఇంకేమీ మాట్లాడే అవకాశం లేకపోయింది.

సుధ పురుషోత్తమరావుగారి కూతురు. ఆ ఊళ్లో ఆయన గొప్ప పలుకుబడి కలవాడు. వ్యాపారవేత్త. పెళ్లయ్యేదాకా, సరదాగా ఉద్యోగం చేస్తానని కూతురు కోరికను మన్నించి ఆమెను లెక్చరరుగా చేరనిచ్చాడు. కాని అతనికి ఆమె అలా ఉద్యోగం చేయటం ఇష్టంలేదు. రెండు మూడు సంబంధాలు ఆయన మనస్సులో మెదులుతున్నాయి. మొన్ననే విదేశాల నుంచి తిరిగివచ్చిన ధర్మారావుగారి అబ్బాయి శ్యామ్‌సుందర్ విషయంలో అతను మొగ్గుచూపిస్తున్నాడు. వాళ్లకి మంచి వ్యాపారం ఉంది. ఆస్తి ఉంది. పైగా కుర్రవాడు విదేశాలకు వెళ్లి వచ్చాడు. అందుకని ఆ సంబంధం కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నాడు.

అచ్యుతం మంచి లెక్చరరు అన్న పేరు సంపాయించుకొన్నాడు. ఇంగ్లీషు లెక్చరరయినా అనవసరపు భేషజం లేదు. తను ఇంగ్లీషు బోధిస్తున్నాడు కనుక ఇతర లెక్చరర్ల కంటె తాను మిన్న అన్న భావం అతనికి లేదు. అంతే కాక మాతృభాషాభిమానం ఉంది. చకోటి వక్త. ఇంగ్లీషు, తెలుగులో చక్కగా ఉపన్యాసం ఇయ్యగలడు. త్వరలోనే విద్యార్థులలోనూ, తోటివారిలోనూ మంచి పేరు సంపాయించుకున్నాడు. అన్నిటిని మించి సైకాలజీ లెక్చరర్ సుధ మన్ననలను ఎక్కువగా పొందుతున్నాడు.

"నేను అనుకున్న విధంగానే మీరు సాధించారు. నాకు చాలా సంతోషంగా ఉంది" అంది సుధ అమృతంతో.

"మీరేమిటి మరీ అభిమానిగా మారిపోతున్నారు. యాక్టర్లకో, రచయితలకో అభిమానులుంటారనుకొన్నా కాని, లెక్చరర్లకు కూడా అభిమానులుంటారని ఇవ్వాళే తెలిసింది." అన్నాడు.

"ఏమన్నా అనుకోండి, నాకు అలా అనిపించింది. నా ఉద్దేశ్యం చెప్పాను. మీకేమన్నా బాధ కలిగిందా?" అని అడిగింది.

"ఇందులో బాధ కలిగించేందుకేముంది. తోటి ఉద్యోగిని అయిఉండి, నాలో ఉన్న లోపాలను చూపించి తూర్పారపట్టాల్సింది పోయి, నన్ను మెచ్చుకుంటుంటే ఆనందంగా ఉంటుంది కాని బాధ ఎందుకు కలుగుతుంది."

"నేను చెప్పిన పదానికి విపరీత వ్యాఖ్యానం చెయ్యనందుకు చాలా థాంక్సు." అన్నది.

"సుధగారు నేనొక విషయం చెప్పనా! విద్యార్థులు మీ క్లాసంటె చెవి కోసుకుంటారు. సైకాలజీ క్లిష్టమయిన సబ్జెక్టయినా మీరెంతో నేర్పుగా, అందరికీ అర్థమయ్యేలాగా చెబుతారని అనుకుంటుంటే నేను విన్నాను. అంతకంటె లెక్చరరుకి ఇంకేం యోగ్యతా పత్రం కావాలి చెప్పండి." అన్నాడు అచ్యుతం.

అతని మాటలకు ఆమె ఏమీ బదులు చెప్పలేకపోయింది. థాంక్స్ అనాలన్న ఆలోచన రానంతగా తబ్బిబ్బయింది. నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ అక్కడినుంచి బయటకు నడిచింది.

అచ్యుతాన్ని ఇంటికి తీసుకువెళ్ళింది సుధ. తండ్రితో పరిచయం చేసి, అతని గొప్పతనాన్ని వివరించింది.పురుషోత్తమ రావు అతనిని మెచ్చుకుంటూ మాట్లాడాడు. మెల్లగా అతని పెద్దలను గురించి అరా తీశాడు. అతను మధ్యతరగతి వాడని తెలియగానే అచ్యుతం పట్ల ఆసక్తి తగ్గింది పురుషోత్తమరావుకి. ఏవో నాలుగు ముక్కలు మాట్లాడి బయటకు వెళ్ళిపోయాడు. అచ్యుతం సుధ దగ్గర సెలవు తీసుకొని తనూ తన బసకు పోయాడు.

అచ్యుతం షల్లీ తనఇంటికి రావటం, కూతురు అతని అభిమానించటం, అతని దక్షతను శ్లాఘించటం పురుషోత్తమ రావుకి ఇబ్బందిని కలిగించాయి. కేవలం ఇబ్బందని చెపితే చాలదు, ఒక విధంగా కలవరపెట్టాయి. ఇలా అభిమానాలుగా మొదలయినవి ఎలా పరిణమిస్తాయో చెప్పలేం. అందులోనూ ప్రాయంలో ఉన్న, అవివాహితలయిన యువతీ యువకుల మధ్య ఇలాంటి పరస్పర అభినందనలు సమర్థనీయంకాదని ఆయన అభిప్రాయం. పైగా అచ్యుతం మధ్య తరగతివాడు కనుక అది అవాంఛనీయం అని కూడా అనిపించింది. దీన్ని మొదట్లోనే తుంచివెయ్యకపోతే ప్రమాదకరం కావచ్చన్నభావం మనస్సులో మెదిలింది. వెంటనే తన దృష్టిలో ఉన్న ధర్మారావు గారబ్బాయి స్ఫురించాడు. ఆలస్యం చేయకుండా, ఆ సంబంధం ఖాయంచేయాలని నిశ్చయించాడు. వాళ్ళకు కబురుచేయటానికి ఏర్పాట్లు చేశాడు.

ఒకరోజు పొద్దున్నే సుధకి పెళ్ళివారొస్తున్నారన్న విషయం చెప్పాడు. వాళ్ళ ఆస్తి వివరాలు, కుర్రవాడి చదువు, విదేశాలకు వెళ్ళిన సంగతి అన్నీ చెప్పాడు. అన్ని విధాల తమ స్థితికి తగిన సంబంధమని కూతురికి నచ్చజెప్పాడు.

సుధ తండ్రికి ఏమీ బదులుచెప్పలేదు. అసలు ఏంచెప్పాలో స్ఫురించటం లేదు. తండ్రి కూడా అన్ని విషయాలు ముందుగానే చెప్పాడు. ఈ విషయమయి

తను వేరే ఏర్పరచుకున్న అభిప్రాయం అంటూ ఇంతవరకూ లేదు. ఇంకా కొన్నాళ్ల ఆగమని తండ్రిని అడుగుదా మంటే దానికి సరిఅయిన కారణం కని పించలేదు. ఆ రోజు కాలేజీకి సెలవు పెట్టి ఇంట్లోనే ఉంది.

పెళ్లివారు రావటం, అన్నివిషయాలు మాట్లాడుకోవటం జరిగింది. ఉభయులకు నచ్చటంవలన ముహూర్తాలు కూడా ఆ రోజే నిశ్చయించారు. మర్నాడు సుధ కాలేజీకి వెళ్లింది. అచ్యుతానికి తన వివాహం సంగతి చెప్పింది. అతను ఆమెను అభినందించాడు.


"మీ అంతస్తుకి, హోదా కి తగిన సంబంధం కుదిరింది. చాలా సంతోషం" అన్నాడు అచుత్యం.

ఆ పెళ్లికొడుకుని గురించి మిగతా వివరాలు అడిగాడు అచ్యుతం. అన్ని విధాల యోగ్యమయినవాడులాగా కనిపిం చాడు సుధ చెప్పిన సంగతులను బట్టి. రోజులు ఇట్టె గడిచిపోయాయి. సుధ పెళ్లి చాలా భారీఎత్తున జరిగింది.

కొత్త కాపురం, కొత్త మనుషులు, కొత్త వాతావరణం ఆ పరిస్థితులలో ఇమడటానికి కొంత కాలం పట్టింది సుధకు. తమ ఇంట్లో వాతావరణానికీ, ఇక్కడికీ చాలా తేడా కనిపించింది. తనవాళ్లు ధనవంతులయినా, అడుగడు గునా, ప్రతినిత్యం దానిని ప్రదర్శించటం కాని, ఆ విషయాన్నే మననం చేసు కోటం, పురుషోత్తమరావుకి కాని, ఆ ఇంట్లో ఇతరులకు కాని లేదు. వ్యాపా రాలు, లావాదేవీలు బయటకి వెళ్లి నప్పుడే, ఇంట్లో ఉన్నప్పుడు సంసార పక్షంగా ఉండేవాళ్లు తమవాళ్లు. ధర్మా రావుగారింట్లో దానికి భిన్నంగా ఉన్నారు. ఎప్పుడూ ఏదో వ్యాపార సంబంధమైన ఆలోచనలే. స్థిమితంగా కూర్చుని భోజనం కూడా చెయ్యరు. వాళ్ల ఈ తత్వం ఆమెకు నచ్చలేదు.

శ్యామసుందర్ ప్రవర్తన కూడా అందుకు భిన్నంగా లేదు. కొత్తగా పెళ్లయింది కనుక అయినవాళ్ల ఇళ్లకు, స్నేహితుల ఇళ్ళకు వెళ్ళటం, వాళ్లు తమ ఇంటికి రావటంతో కొంచెం హడా వుడిగానే రోజులు గడుస్తున్నాయి. కొత్త వాళ్లతో పరిచయాలు, కొత్త అనుభవాలు సుధకు సంతోషాన్ని కలిగించాయి. సరదాలు, తిరగటాలతో కాలం హాయిగా దొర్లుకుపోతున్నది.

మొదటిరోజునుంచి అప్పటివరకు తన చదువును గురించి శ్యామసుందర్ ఒక్క ప్రశ్నకూడా అడగలేదు. అతనూ చదువుకున్నాడు, పైగా విదేశాలలో కూడా చదువుకున్నాడు. అతనికి ఈ విషయంమీద ఎందుకు ఆసక్తి లేదో సుధకి అర్థంకాలేదు. ఎవరి అభిరుచులు వాళ్లవి అనుకుంది. తనే రెండు మూడు తడవలు విదేశాలలో చదువును గురించి భర్తను అడిగింది. దానికి అతను మన స్ఫూర్తిగా సమాధానం ఇవ్వలేదు.




"ఏదో చదివాం - డిగ్రీ వచ్చింది- విదేశాలలో చదువు గొప్పకోసం, హోదా కోసం చదివాను కాని, ఆ చదువును గురించి లెక్చరర్లు ఇయ్యటంకోసం కాదు" అన్నాడు శ్యామసుందర్.

తన సబ్జక్టు గురించి కాని, కాలేజిలో తను లెక్చరరుగా చేసినప్పటి సంగతులను గురించికాని చెప్పినపుడు ఏవో యధాలాపంగా వినేవాడు.

ఆ విషయాలమీద అతనికి శ్రద్ధ లేనప్పుడు తను వాటిని గురించి అతనితో మాట్లాడడం అసమంజసం అనిపించింది సుధకు. ఇహ అతను చెప్పినవి విందామా అంటే, ఎప్పుడూ, ఆడంబరాలు, అలంకరణలు ఇలాంటి విషయాలు తప్ప ఆ ఇంట్లో ఇతరులు కూడా ఇంకేమీ మాట్లాడరు. అలానే ఆ విషయాలను గురించి తను ఆసక్తి చూపించసాగింది. కాని ఎంతకాలమని అలా తెచ్చిపెట్టుకున్న కుతూహలాన్ని నిలుపుకోగలదు. క్రమంగా అంత మందిలో ఉన్న తను ఒంటరివానిలాగా ఫీలయ్యేది.

భర్త వచ్చినతరువాత కొంచెం రిలీఫ్ వచ్చేది. అతను కొంచెంసేపు ఏవో మాటలు చెప్పినా, మళ్లీ మామూలు ధోరణికే పొయ్యేవాడు. వాళ్ల మనస్తత్వం తనకు అర్థంకాలేదు. కొత్తగా పెళ్లయితే ఎన్ని కోరికలు, ఎన్ని ఊహలు ఉంటాయి. వాటిని గురించి తను ఎన్ని కలలు కంది. కాని శ్యామసుందర్‌కి అలాంటివేమీ ఉన్నట్లు

కనిపించదు. అతనికే కాదు ఆ ఇంట్లో ఎవ్వరికి కూడ అలాంటి సరదాలు లేవు. వాళ్ల దృష్టిలో సరదాలంటే ఖరీదైన వస్తువులను కాని, గుడ్డలను కాని కొనటం, పెద్ద పెద్ద హోటళ్లలో విందులు ఆరగించటం. అంతేతప్ప ఆప్యాయతగా మాట్లాడటం. అభిరుచులను తెలుసుకోవటం మొదలయినవేమీలేవు. పోనీ భర్త అభిరుచులేమిటో తెలుసుకుందామన్నా చాలా రోజులు వీలుచిక్కలేదు. అయితే ఆమె చేసిన ప్రయత్నాలవల్ల శ్యామసుందర్ మనస్తత్వం కొంత ఆమెకి తెలిసింది.

తనంత తెలివికలవాళ్లు లేరన్నది అతని మనస్సులో నాటుకుపోయింది. డబ్బు రెండుచేతులతో సంపాయించగలవాడే మనిషి. దానికోసం ఏ మార్గాన్ని అనుసరించినా తప్పులేదన్న అచంచల విశ్వాసం. ఈ తత్వం తనూ అలవరచుకోవాలా అన్న అనుమానం వచ్చేది. అలాకానప్పుడు మరి ఇద్దరూ సన్నిహితం కావటం ఎలా అన్న అనుమానం వచ్చింది ఇంకా కొన్నాళ్లుపోతేనేకాని అతని స్వభావం పూర్తిగా అర్థంకాదేమో ననిపించింది.

"సుధా ఇవ్వాళ మా స్నేహితుడింటికి భోజనానికి పోదాం. వాడు మనిద్దరిని మరీ మరీ రమ్మని చెప్పాడు." అన్నాడు.

"సరే అలాగేపోదాం" అంది.

శ్యామసుందర్ మిత్రుడు గోపాల్, అతని భార్య ఉమ వాళ్లని దళరంగా ఆహ్వానించారు. ఏవో పిచ్చాపాటి కాస్సేపు మాట్లాడారు. ఆ తర్వాత శ్యామ్‌సుందర్ గోపాల్‌తో వ్యాపార విషయాలు మాట్లాడటం ప్రారంభించాడు. భోజనాల దగ్గరకూడ అవే వ్యవహారాలు చర్చకు వచ్చాయి. కాని ఉమ సరదాగా అనేక విషయాలను గురించి మాట్లాడింది. సుధకు ప్రాణం లేచివచ్చింది. ఇన్నాళ్ల నుంచి తనతో అలా ఏ విషయాలను గురించి ఇంటిదగ్గర ఎవ్వరూ మాట్లాడలేదు. ఆమె ఇంకా కొంచెం సేపు అక్కడే ఉందామనుకుంది. కాని శ్యామసుందర్, మిత్రుడితో మాట్లాడే వ్యవహారం పూర్తి అయింది కాబట్టి సుధను తొందరచేసి తీసుకొచ్చాడు.

"ఎంత స్నేహితుడి భార్యతో అయినా మరీ అంత చనువుగా అన్ని విషయాలు మాట్లాడకూడదు. మనకు ఎంతవరకు అవసరమో అంతే మాట్లాడాలి." అన్నాడు దోవలో శ్యామసుందర్.

"అతను మీకు మంచి స్నేహితుడన్నారు. మరి వాళ్లతో చనువుగా మాట్లాడితే తప్పేముంది? అలా కులాసాగా మాట్లాడటానికేగా అక్కడకు మనం భోజనానికి వెళ్లింది" అన్నది సుధ.

"అతను మంచి స్నేహితుడే కాని, ఇవ్వాళ భోజనానికి వాళ్లింటికి వెళ్ళింది వేడుకగా కాదు, ముఖ్యమయిన విషయాలు మాట్లాడటానికి. ఇలా భోజనాలకు వస్తే

తీరిగ్గా అన్ని వివరాలు సేకరించవచ్చు. తాపీగా వాటినిగురించి ఆలోచించవచ్చు" అని ఏదో ఆలోచనలో మునిగిపోయాడు శ్యామసుందర్.

భర్త తత్వం ఆమెకు బోధపడటం లేదు. ఈ స్నేహితంకూడా వ్యాపార దృష్టితోనే చేస్తున్నాడా అన్న అనుమానం కూడా కలిగింది. ఈ ఆలోచనతో ఆమె మెదడు మొద్దుబారింది. తను ఇంత మటుకు చూడనివి, తన ఊహకందని ఎన్నో సంగతులు తను చూస్తున్నది. కొన్నాళ్ళకు ఇంకొక స్నేహితుడు సతీ సమేతంగా సుధవాళ్ళింటికి భోజనానికి వచ్చాడు. అప్పుడు భర్తది ఇదే తంతు. వీటన్నిటినీమించి, ఆ తల్లితండ్రులు, కొడుకులు ఒకరితో వొకరు ప్రవర్తించే తీరుకూడా అసాధారణంగానే ఉంటుంది. మనసిచ్చి మాట్లాడం, చక్కగా కబుర్లు చెప్పుకోవటం అనేది ఏకోశానా ఎవరికీ లేదు. ఎప్పుడూ ఏవో ఇచ్చిపుచ్చుకోవటాలు, లాభనష్టాల బేరీజులు అంతే.

"ఏమండీ ఇవ్వాళ బజారు కెళదాం." అంది.

"దేనికి?" అన్నాడు శ్యామసుందర్.

"నేను చీరలు కొనాలనుకుంటున్నాను.మన ఇద్దరం వెళ్దాం" అని తనకోరిక చెప్పింది.

"నువ్వు వెళ్ళిరా, నాకు వేరే పనుంది" అన్నాడు.

"సరే అయితే ఇంకోరోజు పోదాం లేండి మీ వీలునుబట్టి" అంది.

"నాకు ఏరోజయినా అంత టైము ఉండదు. నువ్వు ఒక్కత్తివు వెళ్ళిరా" అన్నాడు.

ఆ సంభాషణ తరువాత అతను ఆమెతో మాట్లాడింది లేదు. ఏదో పని చూసుకొని పడుకొని నిద్రపోయాడు. పొద్దున్నే లేవటం, కాలకృత్యాలు తీర్చుకొని ఉరుకులు పరుగులమీద ఇల్లు విడిచి వెళ్ళటం, మళ్ళీ రాత్రి పొద్దుపోయి రావటం, ఇంటిదగ్గరకూడా ఆ వ్యాపార విషయాలే చూసుకోవటం, ఏరోజుకూడా వాటిని వదలి కొంచెంసేపయినా మాట్లాడటం కాని, తను చెప్పింది వినటం కాని అతను అలవరచుకోలేదు.

"ఏమండీ మీరు ఎప్పుడూ మీ పనితొందరలోనే ఉంటారు. కనీసం ఆదివారాలయినా, హాయిగా కాలక్షేపం చేయకూడదా? మనసుకి విశ్రాంతి అవసరం లేదా." అని అడిగింది.

"విశ్రాంతి లేనంతగా నేనేంకష్టపడడంలేదు. కాని ఏవో కథలు, కాకరాయలు చెప్పి సమయం వృధాచేయటం నాకిష్టంలేదు" అన్నాడు.

"నేను టైము వేస్టుచేసుకోమనటం లేదు. మనకు కొత్తగా పెళ్ళయింది, సరదాలు అవి ఉండవా? వాటిని గురించి కొంచెమయినా ఆలోచించకూడదా?" అని అడిగింది.

"ఏమో నాకు అలాంటివి ఇష్టముండవు," అన్నాడు ముక్తసరిగా.

తన తండ్రికి వ్యాపారముంది. బోలెడన్ని లావాదేవీలు. చాలామంది వ్యాపారం చేసేవారిని చూసింది. ఇంత కంటె పెద్ద బిజినెస్‌చేసేవారు, ఎక్కువ డబ్బున్నవాళ్లనూ తను ఎరుగును. కాని ఈ రకంగా ఎవరూ ప్రవర్తించటం తన కళ్లారా చూడలేదు. ఎవరూ చెప్పగా విన లేదు. ఇదేవిధంగా అతను ప్రవర్తి స్తుంటే, పెళ్లి ఎందుకు చేసుకున్నట్లు అనిపించింది. కొద్దికాలానికి మార్పు రావచ్చు అన్న ఆశతో కాలం గడుపు తుంది.

పురుషోత్తమరావు కూతురిని అల్లుడ్ని పండగకు తీసుకెళ్లటానికి వస్తున్నట్లు ముందుగా ఉత్తరం రాశాడు. అలానే ఆయన వచ్చాడు. శ్యామసుందర్ తను రాలేనని చెప్పాడు. సుధను తీసుకెళ్ల మన్నాడు. సుధ ఎంతగానో బతిమా లింది కనీసం ఒకరోజయినా ఉండి రమ్మంది. కాదన్నాడు. ఇహ చేసేదిలేక తండ్రితో సుధ బయలుదేరింది.

పురుషోత్తమరావు అత్తవారిని గురించి వివరాలు అడిగాడు. ఏమి చెప్పాలో సుధకి పాలుపోలేదు. అన్నీ బాగానే ఉన్నాయి, అల్లుడినోట్లో శని అన్నట్లున్నది తన పని. తను అర్థంచేసు కున్నవరకు వాళ్ల మనస్థత్వాలను గురించి చెప్పింది. ఆ సంగతులు విని ఆయన కొంచెం గతుక్కుమన్నాడు. వాళ్లు కొంచెం లోకవిరుద్ధంగానే ఉన్నా రనిపించింది. కాని తను ఏంచేయటానికి వీలులేదు, ఈ పరిస్థితులలో అనిపించింది.

సుధ అచ్యుతాన్ని గురించి వాకబు చేసింది. అతనికి ఏదో పెద్ద ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ వచ్చిందని, అక్కడకు వెళ్లాడని తెలిసింది. తను వచ్చి వెళ్లి నట్లు చెప్పమని ఇతర లెక్చరర్లకి చెప్పింది. మూడు రోజుల తరువాత అచ్యుతం వచ్చాడు. సుధను చూసి చాలా సంబరపడ్డాడు. వాళ్ల ఊరు విశేషాలు అత్తగారివాళ్లను గురించి, ముఖ్యంగా భర్తను గురించి ఎన్నో ప్రశ్న లడిగాడు.

కొన్నాళ్లు కలిసి పనిచేసిన కారణంగా అతను ఎంత అభిమానం చూపిస్తున్నాడు. తోటిమనిషి ఏవిధంగా ఉన్నదో తెలుసు కోవాలనే సహజమయిన కోరిక అంత ప్రగాఢంగా ఉంది. అతనితో తనివితీరా మాట్లాడింది సుధ. ఆమెకు ఆరోజు ఎంతో హాయిగా ఉంది. కొంచెం పరి చయమున్న వ్యక్తికి తనను గురించి తెలుసుకోవాలన్న ఆరాటం, కట్టుకున్న భర్తకు కాని, అత్తవారింట్లో ఎవ్వరికి గాని లేకపోవటం ఏదో వెలితిగా కనిపిం చింది సుధకు. సుధ ఊళ్లోఉన్న వారం రోజులలో రెండు మూడు తడవలు వచ్చి వెళ్లాడు అచ్యుతం. "అచ్యుతంగారూ, మీకాఉద్యోగం తప్పకుండా వస్తుంది. మా ఊరువస్తే మా యింటికి తప్పకుండా రండి," అని చెప్పింది బయలుదేరే ముందు సుధ.

"అలాగే వస్తా"నని అతను వెళ్ళాడు.

సుధ అత్తవారింటికి తిరిగివచ్చింది మళ్ళీ యథాప్రకారమే. భర్తలోకాని, ఇంక మిగతా వాళ్ళలో కాని ఏమీ మార్పులేదు.

"మా నాన్న మీకీ గడియారం ఉంగరం పంపించా"రని అతని చేతి కిచ్చింది. గడియారం, ఉంగరం రెండు ఫారిన్‌నుంచి తెప్పించినవే. "Very good చాలా బాగున్నాయి" అన్నాడేకాని, ఆయన ఎట్లాఉన్నారని, ఆ ఊరి సంగతు లేమిటనికాని అడిగిన పాపాన పోలేదు శ్యామసుందర్. సుధ మనస్సులో బాగా నొచ్చుకుంది.

"అదేమిటండి, మా నాన్న ఆరోగ్యం గురించి ఒకమాటకూడా అడగలేదు" అంది కొంచెం ఇబ్బందిగా.

"ఏమన్నా ఉంటె నువ్వే చెప్పేదాని విగా అని అడగలేదు" అన్న సమాధానంతో ఆమె నివ్వెరపోయింది.

"మీ నాన్నగారుకూడా ఈ పనులు చూస్తున్నారుకదా. మీరు కొంచెం టైం మనకోసం విని యోగించకూడదూ."

"ఇలా ఎలాకుదురుతుంది. ఆయన పన్లు ఆయన చూస్తాడు. నావి నాకు ఉంటాయి. ఎవరిలాభాలు వాళ్ళవి. అది కాక అనుభవించటానికి రోజులు ముందర లేవా?" అన్నాడు.

"ఇది ప్రాయం. సరదాలు ఇప్పుడే ఉంటాయి. రోజులు గడిచినకొద్దీ బాధ్యతలు, వ్యాపారాలు ఎక్కువవుతాయి. తీరికచేసుకుంటే ఈ వయస్సులోనే చేసుకోవాలి," అంది,అంతకంటె ఎక్కువగా ఏమీచెప్పలేక.

"నాకలా అనిపించటంలేదు. నా స్వభావమే అంత. నువ్వు మరోవిధంగా అనుకోవద్దు." అన్నాడు.

అనునయంగా, కనీసం ఇన్నాళ్ళకు ఓదార్పుగా ఒకమాట అన్నాడని ఆమె ఆనందపడది.

క్రమంగా వాళ్ళ ఇంటికి [illegible] సంఖ్య పెరిగింది [illegible] భార్యను పరిచయంచే[illegible] పెట్టాడు. వ్యాపార విషయాలను భార్య చేత మాట్లాడించసాగాడు. ఈ మార్పు తనకు నచ్చలేదని సుధ చెప్పినా అతను వినిపించుకోలేదు.

"నువ్వు అలా దూరవతీసుకోని వాళ్ళతో మాట్లాడితే మనకు ఎంతో ప్రయోజనం" అన్నాడు.

"ఎవరు మాట్లాడినా ఒకటేకదా. పైగా నాకు వ్యాపారం గురించి ఏమీ తెలియదాయె" అంది.

"నీకు అవన్నీ తెలియక్కర్లేదు. నువ్వు చదువుకున్నదానివి, రూపవతివి. నువు చెపితే వాళ్ళు దబ్బున అర్థంచేసుకోగలరు" అన్నాడు. వాళ్ళు అర్థంచేసుకోవటం ఎలా ఉన్నా సుధకు భర్తఉద్దేశ్యం ఏమిటో అర్థంకాలేదు. తన తెలివిని, చదువుని, అందాన్నికూడ ఈ వ్యాపార అభివృద్ధికే

ఉపయోగించాలని అతని ఆలోచనా అన్న అనుమానం వచ్చింది సుధకు. ఆ ఆలోచనే ఆమెకు విడ్డూరంగా తోచింది.

కొన్నాళ్ళు గడిచిన తరువాత ఆ కొత్త వాళ్ళతో సుధ మాట్లాడుతుంటే, శ్యామసుందర్ ఇంట్లోకి పొయ్యేవాడు. ఎంతకీ రాడు. ఆమెకు ఏమి మాట్లాడాలో తెలీక ఊరికే కూర్చునేది. విసుగుపుట్టి ఆమె వెళ్ళి భర్తను పిలుచుకువచ్చేది. అవచ్చిన వాళ్ళు సెలవుతీసుకొని పోయేవాళ్ళు. [illegible] ము తనట్లయ్యేది. అతని [illegible] యించింది. ఒక్కొ [illegible] ఎక్కడైనా [illegible] టలులో దిగితే, బలవంతంచేసి అక్కడకు తనను తీసుకెళ్ళేవాడు. ఎంత వారించినా వినలేదు. అక్కడకూడ తనను వదిలి ఎక్కడికో పోయి చాలాసేపు తరువాత వచ్చేవాడు.

"వాళ్ళదగ్గరకు నేనెందుకు? పైన చూసేవాళ్ళకి అసహ్యంగా ఉంటుంది. వాళ్ళదాకా ఎందుకు నాకే మనస్ఫూర్తిగా అలా మీతోరావటం ఇష్టంలేదు. ఇక నుంచి నన్ను రమ్మనకండి" అంది గట్టిగా.

"అలా అనవద్దు సుధా. నాకు చేదోడుగా నిలవటం తప్పులేదుకదా?"

"నేను అక్కడకు వచ్చి మీకు ఏం సహాయం చేస్తున్నానో నాకు అర్థంకావటం లేదు." అంది అమాయకంగా.

"నువ్వు ఉండటమే పెద్ద సహాయం" అన్నాడు.

"అంటే మీ ఉద్దేశం?" అంది.

అతను బదులు చెప్పలేదు

"మీ ఉద్దేశ్యంలో నేనో ఆటబొమ్మలాగా ఉన్నాను. నా రూపాన్ని, తెలివిని మీకోసం ఇలా ఉపయోగించుకోటానికే నన్ను పెళ్ళిచేసుకున్నారా?" అంది.

ఆవేశంతో అతను ఏమీ బదులుచెప్పకుండా అక్కడినుంచి వెళ్ళాడు.

'ఇలాంటి ఉద్దేశ్యంతో పెళ్ళిళ్ళు చేసుకునేవారూ ఉన్నారా,' అన్న భయం కలిగింది. ఆమాట తలుచుకుంటేనే ఒళ్ళు భగభగమండింది.

ఉన్నవాళ్ళకు ఇయ్యాలని తండ్రి ఎంతో తాపత్రయపడి వచ్చినవాళ్ళలో స్థితిమంతులని ఈ సంబంధంచేస్తే వాళ్ళు ఇలాంటివారని తెలిసిన పిమ్మట ఆమెకు ఉద్వేగం ఎక్కువయింది. దీనికేదో పరిష్కారం కనుక్కోవాలి. ఇలాగే కొనసాగితే తను ఏమవుతుంది. తనకు వేశ్యకు తేడా ఏమిటి? అని ఆ రాత్రంతా మథనపడింది. నిక్కచ్చిగా తన మనసులో విషయం భర్తకు తెలియచెయ్యాలని నిశ్చయించుకుంది. తను చెప్పిన విధంగా అతను అంగీకరిస్తేనే తను అతనితో కలిసి ఉండగలదు. లేకపోతే అతనితో సహజీవనం సంభవంకాదు అని నిర్ధారించుకొంది.

మర్నాడు మళ్ళీ ఇంకో అధికారిని ఇంటికి తీసుకొచ్చి, తనకోసం కబురు చేశాడు. సుధ పోవద్దనుకుంది కాని,



ఎవరొచ్చారో చూసి అవసరమయితే నిష్కర్షగా అక్కడే చెప్పాలని ధృఢ సంకల్పంతో అక్కడకు వెళ్లింది.


సోఫాలో కూర్చున్న వ్యక్తిని చూసి విభ్రాంతిపోయింది. ఆమె తేరుకోటానికి కొంత టయిం పట్టింది.

"సుధగారూ! అంత ఆశ్చర్యపడుతున్నారేమిటి? శ్యామసుందర్‌గారు నేను వస్తున్నట్లు చెప్పలేదా?" అని ప్రశ్నించాడు అచ్యుతం.

"లేదు. మరిచిపోయారేమో" అంది.

"మొదట్లో పేరునుబట్టి మీవారిని పోల్చుకోలేదు. కాని, మనిషిని చూడంగానే గుర్తుపట్టాను. మీ గురించి వాకబు చేసి, అతను నన్ను ఇంటికి రమ్మనగానే ఒప్పుకున్నాను" అని వరుసగా ఏకరువు పెట్టాడు.

మీరు కొత్తగా కష్టాలు చేపడతారు! తారాబలం—చంద్రబలం




మళ్ళీ అలవాటు ప్రకారం శ్యామసుందర్ లోపలికిపోయి, భార్య వ్యాపార విషయం అచ్యుతంతో మాట్లాడే వీలు కలిగించాడు.

సుధ అచ్యుతానికి పెళ్ళిఅయినప్పటి నుంచి భర్త పద్ధతిని వివరించింది. ఇటీవల మార్పులు, దానివల్ల తను ఎంత మ్యానత చెందింది విపులంగా చెప్పింది.

"ఈ మనుష్యులు, వీళ్ళ మనస్థత్వం మధ్య నేను బతకలేను. ఇక్కడినుంచి వెళ్ళిపోవటమే మంచి దనిపిస్తున్నది." అంది తన నిర్ణయం తెలియజేస్తూ

"అంతకంటె ఇంకో విధంగా, ఈ. పరిస్థితులలో నిర్ణయించటానికి వీలులేదు. మీ కభ్యంతరంలేకపోతే నేనే మిమ్మల్ని మీ ఊరు తీసుకెళతాను." అన్నాడు.

భర్త అక్కడకు రాగానే తన నిర్ణయం తెలియచేసి అచ్యుతంతోకలిసి బయటకు నడిచింది. ఆ గడపదాటగానే తన చెయ్యి అచ్యుతంచెయ్యితో కలిపి, అలాకలిసి జీవితాంతం నడద్దామన్న తన కోరికనుకూడ విన్నవించింది సుధ.

———